పత్రికాప్రకటన కాకినాడ, మే 11 2018.

**జిల్లాలో ఆర్ అండ్ బి రోడ్లు సక్రమంగా ఉండాలి.**

**కత్తిపూడి - రాజోలు ఎన్ హెచ్-216 రోడ్డు మరమ్మత్తులు లేకుండా చూడాలి.**

–ఆర్ అండ్ బి రోడ్ల పై జరిగిన సమీక్షలో కలక్టర్ కార్తికేయ మిశ్రా

జిల్లాలో వివిధ పథకాల ద్వారా అమలు జరుగుతున్న ఆర్ అండ్ బి రోడ్డును సక్రమంగా ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా సూచించారు.

శుక్రవారంనాడు కాకినాడ కలక్టరేట్ కోర్టు హాలో జిల్లాలో రోడ్డు భవనాల శాఖ చేపడుతున్న రోడ్ల మరమ్మత్తు పనులు కలక్టరు సమీక్షించారు.ఈ సందర్భంగా కలక్టరు మాట్లాడుతూ జిల్లాలో వివిధ పథకాల ద్వారా సుమారు రెండు వేల కోట్ల వ్యయంతో వివిధ రోడ్ల పనులు జరుగుతున్నాయని, ఈ పనులు నిర్ణీత కాలంలో పూర్తి చేయడంతో బాటు నాణ్యతా ప్రమాణాలు కలిగివుండాలన్నారు. జిల్లాలో జాతీయ రహదారి 216 విస్తరణ లో భాగంగా కత్తిపూడి నుండి రాజోలు వరకు జరుగుతున్నపనుల్లో నిర్దిష్ట ప్రమాణాలు పాటించి, గోతులు లేకుండాచూడాలన్నారు. జాతీయ రహదారి 216-ఏ క్రింద జిల్లాలో నిర్మించనున్న ఐదు ఫ్లైఓవర్ల పనులను వేగవంతం చేయాలన్నారు. అదే విధంగా కాకినాడ బైపాస్ రోడ్డు పనుల వద్ద లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా చేపట్టే సామర్లకోట-గోకవరం, పెద్దాపురం-బూరుగుపూడి, రాజమహేంద్రవరం- కేశవరం రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలన్నారు. బిక్కవోలు కాకినాడ రైలు ఓవర్ బ్రిడ్జి పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిఆర్ఎఫ్, ఎండిఆర్, నాబార్డు, ఆర్డిఎఫ్ పనుల పురోగతిని కలక్టరు సమీక్షించారు. ఈ జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పనులను త్వరితగతిన చేపట్టాలన్నారు.

**ఏటిమొగ బ్రిడ్జ్ నిర్మాణానికి చర్యలు ః-**

కాకినాడ ఉప్పుటేరులో నిర్మించే మూడవ వంతెనకు సంబంధించి 116 కోట్లతో నిర్మించే ఈ బ్రిడ్జ్ నిర్మాణానికి మున్సిపల్ కార్పొరేషన్ స్మార్ట్ సిటీతోఅధికారులతో సమన్వయం చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు. ఈ బ్రిడ్జి నిర్మాణ పనులపై నగర మేయర్ సుంకర పావని, ఆర్ అండ్ బి అధికారులతో కలక్టర్ సమీక్షించారు. ఈ బ్రిడ్జ నిర్మాణంలో ఉప్పుటేరులో ప్రయాణించే బోట్ల అనుకూలతను కూడా పరిగణలోనికి తీసుకోవాలన్నారు. ఈ రోడ్డు పనుల ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షించటం జరుగుతుందన్నారు. ఎన్ హెచ్-216 కత్తిపూడి వద్ద కలిసే చోట చేంజ్ఓవర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ సియస్ఆర్ మూర్తి, ఇఇలు , డిఇలు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)